# ఎలికపాము ప్రార్థన

మానవా నీవే మా సృష్టికర్తవు. నీవే రక్షకుడవు, నీపేర్లు అనంతములు. నిన్ను అనేకులు అనేక పేర్లలో పిలవగా తెలుసుకున్నాము. నారాయణా వెంకటప్పా, జోగులూ, రంగమ్మా, హంస్కేన్, పాప, చిట్టి, రాజా - బాబు ఇవి నీ పవిత్ర నామములలో కొన్నిఐ ఉన్నవి

నీవు శాశ్వతుడవు, నీకు మృత్యువు లేదు. నీవు చండ శాసనుడవు. నీ ఆజ్ఞకు లోబడి ఈ పేగు భువనము లన్నీ ఉదరాకాశమున అత్యద్భుతముగా నిలచియున్నవి.

నీవు భీషణుడవు అప్పు డప్పుడు పెద్ద భూకంపములను కలుగ జేసెదవు.

నీ ఆజ్ఞా బద్ధులమై కామక్రోధము లను విడనాడి సంసారాపేక్షలో మాత్రమే మా స్త్రీలతో సంగమించి నీ హృదయయునకు ఆహ్లాదమును వొడగూర్చుచున్నాము.

నీవు ఆగ్రహపరుడవై గర్జించునపుడు మా ప్రాణములు దద్దరిల్లి భయముతో వణకెదము. అంత గర్జించి గూడ మాకే కించి దపాయము గూడ కలుగ జేయవు. ఎంత కరుణామయుడవు. మేము క్రీడించుటకై ఈ మాలమును, మేము సేవించుటకై ఈ చీమును సృజించితివి. ఈ అప్రమేయ వరములకై మేము శత సహస్ర వందనము లర్పించుచున్నాము.

ఓ మహాప్రభూ ! నీవు శిశుడవు, రోగ రహితుడవు. సమస్త ప్రపంచములకు ఆధార భూతుడవు. నిష్కల్మషుడవు సత్యరూపా నీకు జోహారు.

(1935 "చిత్రగుప్త" పత్రికలో ప్రచురించబడింది)

సేకరణ : శ్రీ వావిలాల సుబ్బారావు

- చెలం -